నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 1 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 1, 2023

BHADRADRI KOTHAGUDEM

పేజీలు PAGES : 12




ఖమ్మం నగరంలోని మున్నేరు వద్ద తీగల వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్, ఎంపీలు నామా, వద్దిరాజు, బండి పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే కందాళ, కలెక్టర్ వీపీ గౌతమ్

# సత్తుపల్లికి దళితబంధు



సత్తుపల్లి సభకు హాజరైన జనం

- నియోజకవర్గంలోని అన్ని మండలాలకూ వర్తింపజేస్తాం
- మధిర నియోజకవర్గంలోని బోనకల్లు మండలంలో అమలు చేస్తాం
- గెలవలేమన్న భయంతోనే కాంగ్రెస్ నేతల అడ్డగోలు హామీలు
- తెలంగాణలో ఓట్లు కొనేందుకు కర్ణాటక నుంచి నోట్ల కట్టలు
- అవినీతి కుంభకోణాలు, సీల్డ్ కవర్ల విధానాలు ప్రజలకు బాగా తెలుసు
- గ్యారెంటీ కార్డుల హామీలిస్తున్న కాంగ్రెస్ నేతల సీట్లకే గ్యారెంటీ లేదు..
- ఖమ్మం ప్రజల ఆశీర్వాదంతో మంత్రి అజయ్‌కుమార్ గెలుపు తథ్యం
- పని ఎత్తుకుంటే పట్టువదలని విక్రమార్కుడు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర..
- ఖమ్మం, సత్తుపల్లి పర్యటనలో రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్
- మంత్రి అజయ్‌తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

-లోపలి పేజీల్లో..

'తెలంగాణలో ఓట్లు కొనేందుకు కాంగ్రెస్ పార్టీ నేతలు కర్ణాటక నుంచి నోట్ల కట్టలు తెస్తున్నారు. ఎన్ని కోట్లు తెచ్చినా ఇక్కడి ప్రజల అభిమానాన్ని కొనలేరు. వారిచ్చే హామీలన్నీ అడ్డగోలువే. గ్యారెంటీ కార్డుల హామీలిస్తున్న కాంగ్రెస్ నేతల సీట్లకే గ్యారెంటీ లేదు. తొమ్మిదిన్నరేళ్లలో రాష్ట్రాన్ని తీర్చిదిద్దిన గొప్పనేత.. ముఖ్యమంత్రి కేసీఆర్. పని ఎత్తుకుంటే పట్టువదలని విక్రమార్కుడు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య. ఖమ్మం ప్రజల ఆశీర్వాదంతో మంత్రి అజయ్‌కుమార్ గెలుపు తథ్యం' అని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ఖమ్మం నగరంతోపాటు సత్తుపల్లి, వైరా నియోజకవర్గాల్లో శనివారం ఆయన పర్యటించి మంత్రి అజయ్‌కుమార్‌తో కలిసి ఖమ్మంలో రూ.1,360 కోట్లు, సత్తుపల్లిలో రూ.126 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేశారు. నిర్మాణం పూర్తి చేసుకున్న వాటిని ప్రారంభించారు. అనంతరం మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాలతోపాటు మధిర నియోజకవర్గంలోని బోనకల్లు మండలంలోనూ దళితబంధు పథకాన్ని అమలు చేస్తామన్నారు. ఇందుకు అవసరమైన చర్యలను యుద్ధప్రాతిపదికన తీసుకుంటామన్నారు. బడుగు బలహీన వర్గాలకు తమ ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యం ఏమిటో దీన్ని బట్టి తెలుస్తున్నదన్నారు. పర్యటనలో ఎంపీలు నామా నాగేశ్వరరావు, బండి పార్థసారథిరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, లావుడ్యా రాములునాయక్, కందాళ, మెచ్చా పాల్గొన్నారు. *– ఖమ్మం, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



సత్తుపల్లి : రోడ్ షోలో మంత్రి కేటీఆర్, మంత్రి అజయ్, ఎంపీలు నామా, పార్థసారథిరెడ్డి, రవిచంద్ర, ఎమ్మెల్యేలు సండ్ర, మెచ్చా, ఎమ్మెల్సీ తాతా మధు



కొణిజర్ల : పామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన సభలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే రాములునాయక్, వైరా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్